**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.06.09.2018.**

# హత్య చేస్తానని బెధిరించిన కేసులో ముగ్గురు నిందితులకు జరిమానా, కట్టని పక్షంలో 3 నెలల జైలు శిక్ష

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని **సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్‌లో నమోదైన క్రైం నెం.461/2017 సెక్షన్ 341, 506 రెడ్‌విత్ (34) ఐపిసి కేసులో** నిందితుడైన విజయవాడ సత్యనారాయణపురంకు చెందిన రాచమళ్ళ సూరి (50), రాచమళ్ళ శివ (37) మరియు రాచమళ్ళ సన్ని (20)లపై ది.06.09.2018న 1వ స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున ముగ్గురు నిందితులకు రూ.16,500/- వేల జరిమానా విధించడం జరిగింది. ఒక వేళ జరిమానా కట్టని పక్షంలో మూడు నెలల జైలు శిక్ష అనుభవించాలని తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి సత్యనారాయణపురం గవర్నమెంట్ ప్రెస్ వద్ద నివసించే సుంకర వెంకటి (26) అనే వివాహిత భర్తకు రాచమళ్ళ శివ అనే మహిళతో ఉన్న వివాహేతర సంబంధాన్ని పురస్కరించుకుని ది.8.8.17న రాచమళ్ళ సూరి, అతని భార్య రాచమళ్ళ శివ మరియు అతని కుమారుడు రాచమళ్ళ సన్ని ముగ్గురు కలసి బాధితురాలు సుంకర వెంకటి వద్దకు వచ్చి ఆమెను హత్య చేస్తానని బెధిరించడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన సంఘటనపై బాధితురాలు సుంకర వెంకటి సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్‌లో అదేరోజు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా ముగ్గురు నిందితులైన రాచమళ్ళ సూరి, అతని భార్య రాచమళ్ళ శివ మరియు అతని కుమారుడు రాచమళ్ళ సన్నిలను సత్యనారాయణపురం పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి పైన పేర్కొన్న ముగ్గురు నిందితులపై నేరం రుజువైనందున వీరికి 1వ స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ టి.రమేష్ బాబు గారు ముగ్గురికి రూ.16,500/-ల జరిమానా విధించడం జరిగింది. ఒక వేళ జరిమానా కట్టనిపక్షంలో 3 నెలల జైలు శిక్షను అనుభవించాలని తీర్పునివ్వడం జరిగింది.

-- xx --